



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు 03

### జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ

# వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

### - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో



విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి



విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టంలో


# పారదర్శకత ప్రామాణికం

### - తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**


సమాచార హక్కు చట్టంలో పారదర్శకత ప్రామాణికమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా హైకోర్టు న్యాయమూర్తి శ్యాంకోషి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సి.వి. ఆనంద్, పి.సి.సి.ఎఫ్. సువర్ణ ఇతర అధికారులతో కలిసి ఆర్.టి.ఐ. వారోత్సవాలు-2025 లో భాగంగా సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వికసిత్ భారత్ లో సమాచార హక్కు చట్టం కీలకపాత్ర పోషిస్తుందని, అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. అనంతరం సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసిన జిల్లాలు, సంబంధిత అధికారులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా వృత్తి విద్యా శిక్షణ

### - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా


**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు ఆధునిక సాంకేతిక వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తుందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం ఐ.టి.డి.ఏ. ఉట్నూర్ పరిధిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా యువతకు సాంకేతిక శిక్షణను అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వృత్తి విద్య కోర్సులను అందిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు సూచించారు. నిర్మాణ, ఎలక్ట్రికల్ పనులు, పరికరాల స్థాపన, రోడ్డు, గ్రావెల్ ఇతర పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

# సూత్రాల ద్వారా శాంతి విలువలను పరిచయం చేసిన వ్యక్తి గాంధీ

### -పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ



**మంచిర్యాల, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

అహింస, శాంతి, అనే విలువలను సూత్రాల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్మా గాంధీ ఆలోచనలు నేటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకాలు అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పేర్కొన్నారు.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ దేశభక్తి, గౌరవభావాలతో గురువారం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితిలో పాల్గొనడం గర్వకారణమని, దేశం కోసం పని చేసే దిశగా తాను కట్టుబడి ఉన్నానని వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ ప్రతినిధులు, ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 10 అక్టోబర్ 2025

### కాంగ్రెస్ పార్టీ లో చేరిన
## బి ఆర్ ఎస్ పార్టీ బట్టుపల్లి మాజీ ఉప సర్పంచ్

**కాగజ్నగర్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో బట్టుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఏ. సత్యనారాయణ మరికొంత మంది నాయకులు నేడు



గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాయకత్వంలో సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అని వారు అన్నారు. నేడు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చెయ్యాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పని చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో “ఓటు చోరి సంతకాల సేకరణ” కార్యక్రమం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఓటు చోరీ” కార్యక్రమాన్ని జనాల్లోకి తీసుకు వెళ్లే విధంగా ప్రయత్నం చేయాలని టీపిసిసి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ “ఓటు చోరీ సంతకాల సేకరణ” కార్యక్రమం రామకృష్ణాపూర్ స్థానిక అమ్మగార్డెన్ స్టేజ్ వద్ద ఏర్పాటుచేసి ఓటర్లకు, ప్రజలకు



కేంద్ర ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ ఏ విధంగా గత పార్లమెంటు ఎలక్షన్స్ లో ఓటు చోరికి పాల్పడ్డాయో అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రజల వద్ద నుంచి సంతకాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వము కనివిని ఎరుగని రీతిలో ఓటు చోరికి పాల్పడి మూడోసారి అధికారం చేపట్టిందని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని, ఎలక్షన్ కమిషన్ను తన గుప్పిట్లో పెట్టుకుందని, రాజ్యాంగబద్ధ సంస్థలపై పెత్తనం చెలాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత పార్లమెంట్ ఎలక్షన్స్‌లో బెంగళూరులోని మహాదేవపుర నియోజకవర్గ పరిధిలో లక్షకు పైగా ఓట్లు చోరీ జరిగిందని తెలిసిన ఎలక్షన్ కమిషన్ ఇప్పటివరకు తన నిబద్ధతను, నిజాయితీని నిరూపించుకోలేకపోయిందని దానికి కారణం అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ అని ఎద్దేవా చేశారు. ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలి, ఒక ప్రాంతంలోనే ఉండాలి, ఒకేసారి ఓటు వేయాలి. కానీ గత ఎలక్షన్స్‌లో ఓటర్ లిస్టుల్లో భారీ అవక తవకలు చేసి బీజేపీ గద్దెనెక్కిందని, ఇది ముమ్మాటికీ అప్రజాస్వామీకం, రాజ్యాంగ విరుద్ధం. రాహుల్ గాంధీ



బయటపెట్టిన ఈ అవినీతి ఓటు చోరీ ఇటు బీజేపీకి అటు ఎన్నికల కమిషన్కు మింగుడు పడటం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మెట్ట సుధాకర్, గోపతి బానేష్, గోపు రాజం, మాజీ కౌన్సిలర్లు బొద్దుల ప్రేమ్ సాగర్, ఎర్రబెల్లి రాజేష్, ఆకుల వెంకటస్వామి, కుర్మా సురేందర్, పందిరి లింగయ్య, నేరెళ్ల చంద్రయ్య, ఉటూరి రాజానర్సు, కూనరాపు శివ, బింగి రమేష్, ఈసారపు రమేష్, 8,9 వ వార్డుల కార్యకర్తలు, ఓటర్లు, ప్రజలు పాల్గొన్నారు.

### టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్ గౌడ్ పార్థివ దేహానికి
## నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

జైనూర్ ఈజీఎస్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సురేందర్ గౌడ్ బుధవారం కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క-భుజంగరావు దంపతులు గురువారం



ఉట్నూర్ మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళలర్పించారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధుల పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి సురేందర్ గౌడ్ అకాల మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. సుగుణక్క వెంట నాగపూర్ మాజీ సర్పంచ్ సునిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాధాబాయి, జాదవ్ సులోచనాభాయి, సీనియర్ జర్నలిస్ట్ జగన్ తదితరులు ఉన్నారు.

## సిజేఐ పై బూటూ విసిరిన వ్యక్తిని అరెస్టు చేయాలి
### - సిటిమల భరత్ కుమార్

**జన్నారం, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

సుప్రీంకోర్టులో సీజేఐ గవాయి పై బూతు విసిరిన లాయర్ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో




దళిత సంఘాలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోర్టు హాల్ లో సీజేఐపై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని, మునుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మామిడిపల్లి ఇందయ్య, సంఘం నాయకులు దుమల్ల రమేష్, ప్రవీణ్, నందు నాయక్, మహేష్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో పాము కలకలం

**నస్పూర్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ తీగల్ పహాడ్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో గురువారం



పాము కలకలం రేపింది. హఠాత్తుగా పాము రావడంతో ఆరోగ్య సిబ్బంది, స్థానికులు భయపడినారు. సమాచారం తెలుసుకున్న నస్పూర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. వెంకటేష్ పాములు పట్టుకునే వాళ్లను పిలిపించి, పాము ను పట్టుకున్నారు. పామును పట్టుకోవడంలో ధైర్యం కనబరిచిన డాక్టర్ ఎన్. వెంకటేష్ ని పలువురు అభినందించినారు.

## టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా రతన్ టాటా ప్రథమ వర్ధంతి వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో రతన్ టాటా ప్రథమ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ




సందర్భంగా స్థానిక సాగర్ కాలనీలో గల డవ్ వృద్ధాశ్రమం లోని వయో వృద్ధులకు చద్దర్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టాటా ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

### అపోహలు వీడి నేత్ర, అవయవ
## దానానికి ముందుకు రావాలి
### - నేత్ర, అవయవ దానం పై జనహిత సేవా సమితి
## కృషిని అభినందిస్తూ సత్కారం

**బెల్లంపల్లి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

గోదావరిఖని లోని సింగరేణి మెడికల్ కళాశాలలో సదశయా ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నేత్ర అవయవ దానం కొరకు ప్రజలకి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తొమ్మిది నేత్రదాన కార్యక్రమాలు నిర్వహించిన బెల్లంపల్లి జనహిత సేవా సమితి యొక్క సేవలని అభినందిస్తూ తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సదశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ జనహిత సేవా సమితి సభ్యులు డోలి సుకుమార్, భీమిని కనకయ్య లను ఈ సంవత్సరంలో నేత్రదానం చేసిన ఐదుగురు నేత్రదాతల కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి మెమోంటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ.. ప్రజలందరు అపోహలు వీడి నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని, ఈ సత్కారానికి కారణమైన నేత్ర అవయవ దానం కొరకు ముందుకు వస్తున్న దాతలకి అవగాహన కల్పిస్తున్న జనహిత సభ్యులని నేత్రదాతల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## యువత పొగాకు కు దూరంగా ఉండాలి
### -ఆరోగ్యశాఖ అధికారి

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా సాయికుంట లోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం టొబాకో ఫ్రీ యూత్ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో నేటి నుండి 60 రోజులపాటు పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లో, రద్దీగా ఉండే ప్రాంతాలలో టొబాకో



నియంత్రణ పైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా టొబాకో నియంత్రణ కరపత్రములను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో ఉప కేంద్రాల పరిధిలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యులు, వైద్య సిబ్బంది ద్వారా పొగాకునియంత్రణ, ఉత్పత్తులు, వాటి వినియోగం వల్ల వచ్చే అనర్థాల పైన ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. పొగాకు ఉత్పత్తుల వలన కలిగే నష్టాలు, కుటుంబానికి, గ్రామానికి, దేశానికి చాలా సమస్యలు తీసుకువస్తాయి అన్నారు. దీనివల్ల ఎన్నో కుటుంబాలు జీవనశైలిలో మార్పుల వలన అవగాహన కలిగించుకోవాలని అన్నారు. ముఖ్యంగా యూత్ వీటికి దూరంగా ఉండాలని ఆదేశించినారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ. ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ అసంక్రమణ వ్యాధులు, డాక్టర్ శివ ప్రతాప్, డాక్టర్ అమన్ లింగారెడ్డి, బుక్కా వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, సిహెచ్ఓ




లక్ష్మణస్వామి, సంచాలకులు వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ అపర్ణ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాతిమా మేడం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాలొగొన్నారు.

### పాఠశాల విద్యార్థులకు వన సంరక్షణ పై
## అవగాహన కార్యక్రమం

**భైంసా టౌన్,అక్టోబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో 8,9 వ తరగతి విద్యార్థుల సాంఘిక శాస్త్రం సబ్జెకులో భాగంగా అడవులు వాటి సంరక్షణ అనే పాఠంలో భాగంగా విద్యార్థులకు మరింత అర్థవంతంగా అర్థం చేయించడానికి ఫారెస్ట్ ఆఫీసర్స్ ద్వారా అడవుల వలన ఉపయోగాల గురించి,మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని,అడవులు తగ్గిపోవడం వలన జరిగే



అనార్థాలను గురించి,వన్య ప్రాణుల సంరక్షణ వంటి అనేక విషయలను అవగాహన చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అఫిసర్ లక్ష్మణ్,బీట్ అఫిసర్ హరిలత,పూర్వ విద్యార్థి ఫారెస్ట్ బీట్ అఫిసర్ లెనిన్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజేష్,పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్,ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 10 అక్టోబర్ 2025

## ఎస్ జి ఎఫ్ ఉషూ పోటీల్లో
# గెలుపొందిన తవక్కల్ విద్యార్థి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

గత నెల 22 నుండి 24 తారీకు వరకు జిల్లా, జోనల్, స్టేట్ లో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ ఉషూ పోటీల్లో తవక్కల్ హై స్కూల్ రామకృష్ణాపూర్ లో 9వ తరగతి చదువుతున్న ఈ.యశ్వంత్ తండ్రి శ్రీనివాస్ (సండ. ఫైట్) 45 కేజీ విభాగంలో జిల్లా, జోనల్ స్థాయిలో గెలుపొంది 25. నుంచి 27వ తేదీ వరకు మహబూబాబాద్ లో జరిగినటువంటి స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ పోటీల్లో తృతీయ స్థానాన్ని సాధించుకున్నాడు, గెలుపొందిన క్రీడ కారుని కోచ్ జూల శ్రీనివాస్ లను తవక్కల్ హై స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ , ప్రిన్సిపాల్ రామకృష్ణ అభినందించారు,



అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ఇటువంటి క్రీడలను ప్రోత్సహిస్తున్నటువంటి జిల్లా కలెక్టర్ డీఈఓ యాదయ్య డివైస్ ఓ హనుమంత్ రెడ్డి ఎస్ జి ఎఫ్ సెక్రటరీ యాకూబ్ కి అభినందనలు తెలియజేశారు, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లసానికి శారీరక దారుఢ్యానికి ముఖ్యంగా ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ కరాటే ఇలాంటివి నేర్చుకోవడం వలన వారికి వారే రక్షకులుగా ఉంటూ వారికి మనోధైర్యం పెరుగుతుంది అని తెలియజేశారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

## ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధులలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.



## ఎన్నికల నిర్వహణలో నిబంధనలను
# తప్పనిసరిగా పాటించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని మందమర్రి, తాండూర్, బెల్లంపల్లి మండల కేంద్రాలలో గల మండల పరిషత్ అభివృద్ధి



అధికారి కార్యాలయాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం విడుదల చేసిన కార్యచరణ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# ఆకతాయిలను అదుపులో కి తీసుకున్న షీ టీమ్

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 8,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం లోని ప్రైవేట్ బాలికల వసతి గృహాల వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న ఏడుగురు ఆకతాయిలను పట్టుకున్న మంచిర్యాల జిల్లా షి టీమ్. గురువారం పట్టణంలో ప్రైవేట్ బాలికల వసతి గృహాల వద్ద వెకిలి చేష్టలు చేస్తున్న ఏడుగురు ఆకతాయిలను మంచిర్యాల షి టీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగింది అని మంచిర్యాల షి టీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు. ఎవరైన విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700,ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చును అన్నారు.

# భారీ మొత్తంలో గంజాయి మొక్కలు స్వాధీనం

### - నిందితుని అరెస్టు, రిమాండ్
### - బహిరంగ మార్కెట్లో 16 లక్షల విలువ
### - అషోద గ్రామం లో పంటచేళ్లలో 160 గంజాయి మొక్కలు లభ్యం
### - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గంజాయి రవాణా చేసిన, సేవించిన, పండించిన, వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలతో అణచివేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం అశోద గ్రామంలో భారీ ఎత్తున గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ ప్రత్యేక బృందంతో నిందితుడు పంటచేలలో పత్తి పంట మరియు కంది పంట మధ్యలో గంజాయి మొక్కలను పెంచుతున్నగా



వాటిని పట్టుకున్నట్లు తెలియజేశారు. బుధవారం గ్రామీణ మండలంలోని అశోద గ్రామంలో అంతర పంటగా సాగిస్తున్న 160 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితున్ని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు.స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల వివరాలు ఇలా వున్నాయి. మూడూ ఫీట్లవి 06 ముక్కలు, నాలుగు ఫీట్ల 40 ముక్కలు, ఐదు ఫీట్లవి 107 ముక్కలు, ఆరు ఫీట్లవి 06 ముక్కలు, ఏడు ఫీట్ల 01, మొక్క మొత్తం 160 మొక్కలు లభ్యమైనట్టు, వాటి విలువ బహిరంగ మార్కెట్లో 16 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. గంజాయి పండిస్తున్న వారి పట్ల కేసులో నమోదు చేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా జిల్లా కలెక్టర్కి నివేదికలు పంపనున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఇంత భారీ ఎత్తున గంజాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించినటువంటి రూరల్ సీఐ కె ఫణి ధర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్, సిబ్బంది మంగల్ సింగ్, విటల్ మరియు సురేష్ లను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె ఫనిధర్ మరియు ఎస్ఐ విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోలిండియాలో సింగరేణియుల సత్తా చాటాలి

### - ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్

**మందమర్రి, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

త్వరలో జరగనున్న కోలిండియా స్థాయి క్రీడ పోటీల్లో క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సింగరేణియుల సత్తా చాటాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్ లు అన్నారు. ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించిన డిపార్ట్మెంటల్ వాలీబాల్ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి




సి%డ%ఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడలు అందరిలో మానసిక ఉల్లాసం సానుకూలతను నింపుతాయని మంచి ఆరోగ్యం క్రమశిక్షణ టీం వర్క్ ను వికసింపజేస్తాయని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని అన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను, క్రీడలకు ప్రోత్సహించాలని కోరుతూ క్రీడల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు. క్రీడల్లో రాణించి కోల్ ఇండియాలో పతకాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు మైదానం ఇన్చార్జి నస్పురి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సూత్రాల ద్వారా శాంతి విలువలను
# పరిచయం చేసిన వ్యక్తి గాంధీ

### . -పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ

**మంచిర్యాల, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

అహింస, శాంతి, అనే విలువలను సూత్రాల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్మా గాంధీ ఆలోచనలు నేటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకాలు అని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పేర్కొన్నారు.



ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ దేశభక్తి, గౌరవభావాలతో గురువారం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితిలో పాల్గొనడం గర్వకారణమని, దేశం కోసం పని చేసే దిశగా తాను కట్టుబడి ఉన్నానని వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ ప్రతినిధులు, ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా వృత్తి విద్యా శిక్షణ

## ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు ఆధునిక సాంకేతిక వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తుందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం ఐ.టి.డి.ఏ. ఉట్నూర్ పరిధిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా యువతకు సాంకేతిక శిక్షణను అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వృత్తి విద్య కోర్సులను అందిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు సూచించారు. నిర్మాణ, ఎలక్ట్రికల్ పనులు, పరికరాల స్థాపన, రోడ్డు, గ్రావెల్ ఇతర పనులను వేగవంతం చేయాలని తెలిపారు.